డీఎస్సీకి ఉచిత కోచింగ్

జగిత్యాల రూరల్, మార్చి12: జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందిన షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులకు ఉపాధ్యాయ నియామ కాల డీఎస్సీ కోసం ఉచిత వసతితో పాటు కోచింగ్ ఇవ్వనున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి జిల్లా అధికారి రాజ్‌కుమార్ మంగ శవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల స్టడీ సర్కిల్‌లో ఏప్రిల్ 5 నుంచి జూన్ 14 వరకు ఉచితంగా కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు డైట్ లేదా బీఎడ్, టెట్‌లో తప్పని సరిగా ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. ఆయా జిల్లాలకు సంబంధించిన అభ్యర్థులు htt// tsstudycircle.co.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఉగాది కవితల పోటీ

మారుతీనగర్, మార్చి 12 : జిల్లా స్థాయి ఉగాది కవితల పోటీలను రచయితల సం ఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఉగాది ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రాంపల్లి రఘుపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా 20 ఫంక్తులకు మించకుండా 8801 800222, 9014354283కు వాట్సాప్ ద్వారా ఈ నెల 30లోగా పంపాలని తెలిపా రు. ప్రతిభ కనబర్చిన కవితలకు వచ్చే నెల 9న మెట్‌పల్లిలో నిర్వహించే ఉగాది ఉత్స వాల్లో అవార్డు ప్రదానం చేస్తామన్నారు.

కొడిమ్యాల: హిమ్మత్‌రావుపేట, కొండాపురం గ్రామాల నుంచి కరీంనగర్‌లోని కదనభేరికి తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

కదనభేరికి తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

మల్యాల/మేడిపల్లి/కథలాపూర్/కొడిమ్యాల, మార్చి 12: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన కరీంనగర్‌లో ఎంపీ అభ్యర్థి వినో ద్‌కుమార్‌కు మద్దతుగా ఏర్పాటు చేసిన కరీంనగర్ కదనభేరి సభకు జిల్లా నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మల్యాల ఎక్స్‌రోడ్ వద్ద పార్టీ జెండా ఊపి వాహనశ్రేణిని ప్రారంభించారు. నాయకులు రామ్మోహన్‌రావు, సుదర్శన్, సాగర్‌రావు, మధుసూదన్‌రావు, రాంలింగారెడ్డి, సుభాన్, అ జహర్, భూపతిరెడ్డి, జనగం శ్రీనివాస్, రాజేశ్వర్‌రెడ్డి ఉన్నారు. మేడిపల్లి మండలం లింగం పేటకు చెందిన బీఆర్ఎస్ నాయకులు జలపతిరెడ్డి, ఆనందరెడ్డి, లక్ష్మారెడ్డి, కథలా పూర్ మండల నాయకులు ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లగా నాయకులు జెండా ఊపి ప్రారంభించారు. బీఆర్ఎస్ కొడిమ్యాల మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్ అధ్వ ర్యంలో రెండు వేల మంది కార్యకర్తలు కదనభేరి సభకు తరలివెళ్లారు.

మేడిపల్లి: సభకు తరలుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

తాగు నీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

రాయికల్, మార్చి 12: వేసవి కాలంలో తాగునీటి సమస్య లేకుండా చూడడంతో పాటు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు అధికారులకు సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం చైర్మన్ అధ్యక్షతన మున్సి పల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరితహారం మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టాలని, టీయూఎఫ్ఐడీసీ నిధుల ద్వారా ప్రారంభించిన పనులు, మున్సిపల్ కార్యాలయ భవన నిర్మా ణం కూడా పూర్తయ్యేలా చూడాలని కౌన్సిలర్లు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. రంజాన్ సందర్భంగా ప్రార్థనా మందిరాల వద్ద లైటింగ్, శానిటేషన్ పనులు చేపట్టాలని కోరారు. 31 అంశాలను ఏక గ్రీవంగా తీర్మానించి ఆమోదించారు. సమావేశంలో మున్సిపల్ కమిష నర్ జగదీశ్వర్‌గౌడ్, వైస్ చైర్‌పర్సన్ రమాదేవి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పసుపు క్వింటాల్ @ రూ.16,295

మెట్‌పల్లి, మార్చి12: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో మంగళవారం పసుపు కాడి రకానికి క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.16,295 పలికింది. కనిష్ఠంగా రూ.6 వేలు, అదే విధంగా పసుపు గోళ క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.14,427, కనిష్ఠంగా రూ.3 వేలు, పసుపు చూర క్వింటాల్‌కు గరిష్ఠంగా రూ.13,527, కనిష్ఠంగా రూ. 6,166 ధర పలికింది. మంగళవారం 1007 క్వింటాళ్ల పసుపు అమ్ముడు పోయింది. ఇప్పటి వరకు 12,270 క్వింటాళ్ల పసుపు కొను గోలు జరిగినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

పోషణ్‌మాసంపై అవగాహన

జగిత్యాల రూరల్, మార్చి12: జగిత్యాల పట్టణంలోని పలు అంగ న్‌వాడీ కేంద్రాలతో పాటు టీఆర్ నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా బాల్య సంరక్షణ, విద్య, సంప్రదాయక ఆహార పద్ధతులు, పోష కాహారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 టోల్‌ఫ్రీ నంబర్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో సూపర్‌వైజర్లు లావణ్య, కవితారాణి, చైల్డ్ హెల్ప్‌లైన్ కౌన్సిలర్ సమల, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సహకార సంఘ సర్వసభ్య సమావేశం

సారంగాపూర్, మార్చి13: సహకార సంఘ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం మండల కేంద్రంలో చైర్మన్ ఏలేటి నర్సింహారెడ్డి ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 2022-23 సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ ఆమోదం, 2023 ఏప్రిల్ నుంచి మార్చి 2024 వరకు ఆదాయ, వ్యయ పట్టికల ఆమోదం, దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు వందశాతం వసూలు చేయడం, డిపాజిట్లు సేకరించడం, సం ఘం పరిధిలోని అన్ని గ్రామాలకు ఎరువులను అందుబాటులో ఉంచ డం తదితర అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు. సమావేశం లో వైస్ ఎంపీపీ సురేందర్, ఎంపీటీసీ సుధాకర్‌రావు, సంఘం ఉపా ధ్యక్షుడు బాపురాజు, సీఈవో ఇస్మాయిల్ పాల్గొన్నారు.

ఎస్ఎంసీ చైర్మన్‌కు ఘన సన్మానం

రాయికల్, మార్చి 12: భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసీ చైర్మన్ జక్కుల రాజేంద్ర ప్రసాద్‌ను మంగళవారం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలలో పదో తరగతి విద్యా ర్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయురాలు రమణి, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, సహకారం సంఘం అధ్యక్షుడు ముత్యంరెడ్డి పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సత్యం

కొడిమ్యాల, మార్చి 12: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధ నకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని చొప్ప దండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. తిర్మ లాపూర్‌లో మంగళవారం బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతో గెలుపొందిన ప్రతిఒక్కరూ చట్టసభలోకి అడుగు పెడుతునట్లు చెప్పారు. శనివారం పేట గ్రామంలో మున్నూరుకాపు సంఘ భవనం, పార్టీ జెండా, హిమ్మ త్‌రావుపేటలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. తిప్పాయిపల్లిలో రూ.15 లక్షల సీసీ రోడ్డుకు భూమి పూజ చేసి శిలాఫలకం ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజమణి, మాజీ సర్పంచులు, నాయకులు తదితరులు ఉన్నారు.

అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం, మార్చి 12: అప్పుల బాధతో ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఎర్రాపూర్‌లో చోటు చేసుకుంది. ఎస్ఐ అనిల్ వివ రాల ప్రకారం.. గ్రామానికి చెందిన మలావత్ అమీలాల్ (45) ఇద్దరు కూతుర్ల విహాహానికి రూ. 6లక్షల అప్పు చేశాడు. వాటిని తీర్చే మార్గం లేక ఈనెల 9న ఇంట్లో ఉరేసుకుంటుండగా, అతడి భార్య ప్రమీల చూసింది. చుట్టుపక్కల వారి సాయంతో మెట్‌పల్లి ప్రభుత్వ దవాఖా నకు తీసుకువెళ్లగా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. అమీలాల్ భార్య ప్రమీల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు.

బైక్ అదుపు తప్పి యువకుడి మృతి

కథలాపూర్, మార్చి 12: మండలంలోని దుంపేట శివారులో బైక్ అదుపు తప్పి పడి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లాకు చెందిన బత్తుల రామకృష్ణ(33) మృతిచెందినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. రామకృష్ణ తాత్కాలికంగా కథలాపూర్‌లో నివాసం ఉంటూ చింతకుంట లో బిల్డింగ్ సెంట్రింగ్ చేసేవాడు. సోమవారం రాత్రి చింత కుంట నుంచి కథలాపూర్‌కు బైక్‌పై వెళ్తుండగా, దుంపేట శివారులో అదుపుతప్పి పడిపోయాడు. తలకు గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. రామకృష్ణ బావమరిది బండారు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ పేర్కొన్నారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

మెట్‌పల్లి, మార్చి 12: మెట్‌పల్లిలోని తిలక్‌నగర్‌లో తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో దొంగతనం జరిగింది. ఇంట్లో నుంచి రూ. 87 వేలు విలువ చేసే సొత్తును దొంగలు ఎత్తుకెళ్లారు. ఎస్ఐ చిరంజీవి వివరాల ప్రకా రం... తిమ్మని విజయ నిర్మల తిలక్‌నగర్‌లో టైలరింగ్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నది. ఈనెల 11న కూతురుతో కలిసి ఇంటికి తాళం వేసి ఇబ్రహీంపట్నంలోని తన సోదరుడి ఇంటికి వెళ్లింది. మంగళవారం ఉదయం తిరిగి ఇంటికి వచ్చేసరికి తాళం పగులగొట్టి ఉంది. ఇంటి లోపల వస్తువులు చిందరవందరగా పడి ఉన్నా యి. బీరువాలో ఉన్న రూ. 87 వేలు విలువ చేసే ల్యాప్‌టాప్, 20 తు లాల వెండి, 2 గ్రాముల బంగారు కమ్మలు, రూ. 24వేల నగదు, పట్టుచీరను దొంగలు ఎత్తు కెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చిరంజీవి పేర్కొన్నారు.

'నాయీ బ్రాహ్మణ' అధ్యక్షుడిగా మహేందర్

పెండెం మహేందర్

జగిత్యాల టౌన్, మార్చి 12: జిల్లా కేంద్రంలోని నాయీ బ్రాహ్మణ సంఘంలో మంగళవారం జగిత్యాల పట్టణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఎన్నికలు నిర్వహించారు. జగిత్యాల పట్టణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడిగా పెండెం మహేందర్ భారీ మెజార్టీతో గెలిచాడు. ఉపాధ్యక్షుడిగా మర్రిపెల్లి గంగరాజం, కార్యద ర్శిగా రాచమల్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మర్రిపెల్లి సాగర్, కోశా ధికారిగా రాచర్ల శ్రీనివాస్ గెలుపొందారు. నూతనంగా ఎన్నికైన కార్య వర్గాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అభినందించారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు

● మెట్‌పల్లి, కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

మెట్‌పల్లి, మార్చి12: వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకుని ప్రత్యేక చర్యలు తీసుకో వాలని మున్సిపల్ అధికారులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ఆదే శించారు. మంగళవారం మున్సిపల్ చైర్‌ప ర్సన్ సుజాత అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడారు. పట్టణంలో పారిశుధ్యం, నీటి సరఫరా, రంజాన్ మాసం ఉపవాస దీక్షలు తదితర వాటికి సంబంధించి ఒక ముందస్తు యాక్షన్ ప్లాన్‌ను తయారు చేసుకోవాలని, మసీ దుల్లో పారిశుధ్య నిర్వహణ, లైటింగ్ ఏర్పా ట్లను చేయాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. సమావేశంలో ప్రవేశపెట్టిన ఎజెండాలోని అంశాలను సభ్యులు చేతులెత్తి ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్ర శేఖర్‌రావు, కమిషనర్ మోహన్, మున్సి పల్, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికా రులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

తాగు, సాగు నీటిపై దృష్టి సారించాలి

కోరుట్ల రూరల్, మార్చి 12 : వేసవి కాలం నేపథ్యంలో తాగు సాగునీటిపై ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టి సారించా లని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ఆదేశించారు. మంగళవారం మండల పరి షత్ సమావేశ మందిరంలో ఎంపీపీ తోట నారాయణ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ నెల 17 నుంచి 24 వరకు ఎస్సారెస్పీ ద్వారా తాగునీటిని విడుదల చేస్తున్నారని ఈ నీటిని రైతులు సద్వినియోగం చే సుకోవాలన్నారు. పదోతరగతి పరీక్షలు సమీపిస్తున్న నేప థ్యంలో విద్యార్థులకు బస్సు సౌకర్యంపై దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లో పారిశు ధ్యాన్ని ప్రత్యేకాధికారులు సమీక్షిం చాలన్నారు. సమావేశంలో జడ్పీటీసీ లావ ణ్య, వైస్ ఎంపీపీ స్వరూప, ఎంపీడీవో రామకృష్ణ, పంచాయతీరాజ్ డీఈ గోపాల్, శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్య క్షురా లు మాధురి, సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నర్సారెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఖయ్యూం, ఎంపీటీసీలు, ప్రజాప్రతిని ధులు, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బ రాజన్న ఆదాయం రూ.55.47లక్షలు

సారంగాపూర్, మార్చి 12: పెంబట్ల దుబ్బ రాజేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మో త్సవాల ఆదాయం మొత్తం రూ. 55.47ల క్షలు సమకూరినట్లు ఈవో అనూష, ట్రస్ట్ పౌండర్ శంకరయ్య పేర్కొన్నారు. బ్రహ్మో త్సవాలు మార్చి6 నుంచి 11 వరకు ఆరు రోజుల పాటు నిర్వహించగా మంగళవారం ఆదాయాన్ని లెక్కించారు. హుండీ ద్వారా రూ.29లక్షల90వేల765, కోడె మొక్కులు, ప్రత్యేక దర్శనాలు, ప్రసాదాలు వివిధ టికెట్ల ద్వారా రూ.25లక్షల57వేల804 ఆదాయం సమకూరినట్లు అధికారులు పేర్కొన్నారు. మిశ్రమ బంగారం 17.5 గ్రాములు, మిశ్రమ వెండి 5.2 కిలోలు వచ్చినట్లు పేర్కొ న్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవ త్సరం హుండీ ఆదాయం రూ 2లక్షల పైగా వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. కార్య క్రమంలో దేవాదాయ శాఖ ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్ చంద్రశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, ప్రజాప్రతినిధు లు తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

● కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

మల్లాపూర్, మార్చి 12: పోరాట యోధురాలు, చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చే యాలని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. మంగళవారం మొగిలిపేటలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రజక సంఘాల అభివృద్ధికి తన వంతుగా ఎల్లవేళలా కృషి చేస్తా నని తెలిపారు. ఇక్కడ వైస్ ఎంపీపీ నాగేశ్, మాజీ సర్పంచ్ నాగరాజు, ఎంపీటీసీ సత్తమ్మ, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఆదిరెడ్డి, రజక సంఘం మండలాధ్యక్షుడు నర్స య్య, గ్రామాధ్యక్షుడు లక్ష్మీనర్సయ్య, నాయకులు మల్లయ్య, మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, గంగాధర్, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

ఇబ్రహీంపట్నం, మార్చి 12: నియోజకవర్గ గ్రామా ల అభివృద్ధి ధ్యేయమే తన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. మంగళవారం డబ్బ గ్రామంలో రూ.3లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో నిర్మించ

చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

నున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పను లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నియోజకవర్గాల్లోని అన్ని గ్రామాల్లో మౌలిక వస తుల కల్పనకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్ర మంలో ఎంపీపీ భీమేశ్వరీ, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, ఎంపీ టీసీ శాంత, కో-ఆప్షన్ సభ్య డు చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ గంగాధర్, పుప్పాల నర్సయ్య, బీఆర్ఎస్ మండ లాధ్యక్షుడు దశరథ్‌రెడ్డి, నాయకులు జగన్‌రావు, రమేశ్, సత్యనారాయణ, సుమన్, జీవానందం, దేవయ్య, బీఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి ఓటడిగే నైతిక హక్కు లేదు

● కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాల్సిందే
● పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి

జగిత్యాల, మార్చి 12: దేశానికి అన్నంపెట్టే రైతన్నకు అండగా నిలవడం మనందరి బాధ్యత అని.. కనీస మద్ద తు ధరకు చట్టబద్ధత కల్పించకుండా పార్లమెంట్ ఎన్ని కల్లో ఓటు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. మంగళవా రం ఆయన జగిత్యాల రూరల్ మండలం తిప్పన్నపేటలో జగిత్యాల రామాంజనేయ మున్నూరు కాపు సంక్షేమ సం ఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఫంక్షన్‌హాల్‌ను సందర్శించి రు.20లక్షల ప్రొసీడింగ్ పత్రాలతోపాటు తనవంతుగా లక్ష రూపాయల చెక్కు అందజేశారు. అలాగే జిల్లా కేంద్రం లోని పొన్నాల గార్డెన్‌లో జిల్లా విశ్వకర్మ కులబాంధవుల ఆత్మీయ మహాసభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీని సంఘం సభ్యులు సన్మానించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. వృతిపరంగా విశ్వకర్మలకు వి ద్యుత్ రాయితీ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంద ని, ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

న్నారు. పరికరాల కొనుగోలు కోసం రూ.5లక్షలు అందిం చేలా కృషి చేస్తానన్నారు. ఒక్కొక్కరి ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని చెప్పిన బీజేపీ ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా వేయలేదని మండిపడ్డారు. అలాగే జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో పలు గ్రామాల గౌడ సంఘం సభ్యులు, జీవన్‌రెడ్డిని కలిశారు. గీతా కార్మికుల కోసం సహకార సంఘాల ఏర్పాటు చేశామని, భూమి కొనుగోలు పథకం కింద ప్రభుత్వ భూములు కొనుగోలు చేసి, 50శాతం రాయితీపై గీత కార్మికులకు కేటాయించా లని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తానన్నారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు బండారి రాజ్‌కు మార్, ఉపాధ్యక్షులు అంజయ్య, రాజేశం పాల్గొన్నారు.

నర్సన్న సన్నిధిలో రథోత్సవం

ధర్మపురి, మార్చి 12: ధర్మపురి లక్ష్మీనర సింహస్వామి వారి సన్నిధిలో మంగళవారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి క్షేత్రానికి చేరుకున్న భక్తులు మొదట గోదా వరి నదిలో స్నానాలాచరించి సంకల్పా ది పూజలు నిర్వహించారు. అనంతరం లక్ష్మీన రసింహస్వామి ఆలయంతో పాటు అను బంధ ఆలయాల్లో భక్తులు స్వామివార్లను దర్శించుకొని పట్టెనామాలు, కోరమీసాలు సమర్పించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

ఓటు హక్కుపై అవగాహన

మెట్‌పల్లి, మార్చి 12: పట్టణంలోని జ్ఞా నోదయ డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవా రం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో కళా శాల కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కేవీ సంతోష్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా కార్యదర్శి అనిల్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఉప న్యాసకులు, తదితరులు పాల్గొన్నారు.

మండలాధ్యక్షుడిగా గంగా లక్ష్మణ్

ఇబ్రహీంపట్నం, మార్చి 12: పంచాయతీ కార్యదర్శుల మండలాధ్యక్షుడిగా గంగా లక్ష్మ ణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళ వారం మండలకేంద్రంలో పంచాయతీ కార్య దర్శులు సమావేశం నిర్వహించారు. కార్యద ర్శిగా బొద్దుల సరిత, కోశాధికారిగా జిల్లా ప్రసాద్, రైటర్‌గా బూర్ల నిరోషను ఏకగ్రీవం గా ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు.

'రైతు నేస్తం' ద్వారా అవగాహన

ఇబ్రహీంపట్నం/మల్యాల మార్చి 12: ఇబ్రహీంపట్నం, మల్యాలలోని రైతు వేది కల్లో రైతు నేస్తం కార్యక్రమం ద్వారా రైతు లకు వివిధ పంటలపై మంగళవారం అవగా హన కల్పించారు. ఇబ్రహీంపట్నంలో వ్యవ సాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, సం గారెడ్డి పండ్ల పరిశోధన స్థానం ప్రధాన శాస్త్ర వేత్త డాక్టర్ సుచిత్ర, మల్యాలలో జగిత్యాల వ్యవసాయ కళాశాల ఏడీఆర్ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయాధికారి వాణి ఆధ్వర్యంలో మామిడి పంటలపై అవగాహన కల్పించారు. మామిడిలో పిందెరాలడం వాటి నివారణ చర్యలు సూచించారు.

పీఆర్‌సీ ప్రకటించాలి

జగిత్యాల టౌన్, మార్చి 12: రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన నాలు గు డీఏలు వెంటనే ప్రకటించాలని, పీఆర్‌సీ రిపోర్టు ఇచ్చి వేతన హెచ్చింపు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ తీర్మానించింది. మంగళవారం స్థానిక గీతాగ్రంథాలయంలో నిర్వహించిన జిల్లా కార్యనిర్వాహక సమావేశంలో నాయ కులు మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న ఉపా ధ్యాయుల బదిలీలు చేపట్టాలన్నారు. కార్య క్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు దేవయ్య, ప్రసాదరావు, రాష్ట్ర సహాధ్య క్షుడు నరేందర్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శి వెంకరమణ రావు, రాష్ట్ర బాధ్యులు రాజేంద్రప్రసాద్, మైపాల్‌రెడ్డి, మహిళా జిల్లా కన్వీనర్, కో-క న్వీనర్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు

● ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ● పలు అభివృద్ధి పను ప్రారంభం

నందగిరిలో సహకార సంఘ భవనం ప్రారంభించిన అనంతరం మాట్లాడుతున్న ప్రభుత్వ విప్

పెగడపల్లి, మార్చి 12: రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లు చేపడుతుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం నందగిరిలో రూ.45 లక్షలతో నిర్మించిన సహకార సంఘం నూతన భ వనాన్ని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, సింగి ల్‌విండో చైర్మన్ కర్ర భాస్కర్‌రెడ్డితో కలిసి ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గన్నీ బ్యా గుల్లో నాణ్యత లోపించడంతో పాటు, సివిల్ సప్లై అధికా రుల నిర్లక్ష్యం వల్ల తక్కువగా వస్తుండడంతో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు తీవ్ర నష్టం కలుగుతున్నదన్నా రు. అనంతరం ఐతుపల్లిలో రక్షిత నీటి పథకం, మద్దుల పల్లిలో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్య క్రమంలో విండో చైర్మన్లు రమణారావు, వేణుగోపాల్, ఎంపీపీ శోభ, జడ్పీడీసీ రాజేందర్‌రావు, వైస్ ఎంపీపీ గంగాధర్, విండో వైస్ చైర్మన్ కిషన్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీని వాస్, డీసీవో సత్యనారాయణ, సీఈవోలు, విండో డైరె క్టర్లు, నాయకులు ఉన్నారు.

జగదీశ్వర్ ఎంపికపై హర్షం

జగిత్యాల, మార్చి 12: రాష్ట్ర టీఎన్జీవో ఉద్యోగుల సెంట్రల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా మారం జగదీశ్వర్ ఎన్నికైనందున జిల్లా పశువైద్యసంవర్ధక శాఖ టీఎన్జీవోఏ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కందుకూరి పూర్ణచందర్ అభినందనలు తెలిపారు. పశువైద్య పశుస